క్లుప్తంగా

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు



మామునూరులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి అనూష

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు, నరసింహాపురం గ్రామాల్లో శుక్రవారం పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గ్రామాల్లో మురుగునీటి కాల్వలను శుభ్రపరిచారు. పాఠశాలలు, బహిరంగ స్థలాల్లోని చెత్త చెదారాలను తొలగించారు. పారిశుద్ధ్య పనులను గ్రామ ప్రత్యేకాధికారి, విద్యుత్ ఏఈ జి.అనూష పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అల్పాహారం



అల్పాహారం పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివే డే స్కాలర్స్ విద్యార్థినులకు శుక్రవారం సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన అల్పాహారం పంపిణీ చేశారు. ఉదయం 6 గంటలకే దూర ప్రాంతాల నుంచి రావడం వలన వారు ఆహారం తీసుకోరని.. దీంతో అనారోగ్యానికి గురౌతున్నారని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న లయన్స్‌క్లబ్ 15 రోజుల పాటు ఉదయం అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దొడ్డా కృష్ణయ్య, దారా కృష్ణారావు, మందపాటి ప్రభాకర్‌రెడ్డి, గంధ్ర సోమిరెడ్డి, రంగారావు, ప్రిన్సిపాల్ డి.భాగ్యలక్ష్మి, ఎస్‌కె రజియా సుల్తాన్ పాల్గొన్నారు.

రూ.15 వేలు వితరణ..

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 89మంది విద్యార్థులకు అల్పాహారానికి తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్‌కే సాధిక్ అలీ శుక్రవారం రూ.15 వేలు వితరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మార్చి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవాసదనంలో అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల సేవా సదనంలో శుక్రవారం జర్నలిస్ట్ మువ్వా రామకృష్ణ, లక్ష్మి దంపతుల కుమారుడు సాయి కమల్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని మధిర సేవా సమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాద్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన రోజు పేరుతో డబ్బులు వృథా చేయకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానసిక వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల నవీన్ కుమార్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి: మండలంలోని గేటుకారేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజామొహినుద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాటంతో పాటు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. కూలీనాలీ చేసుకుని జీవించే కుటుంబంలో ఇంటి పెద్ద ప్రమాదానికి గురికావటంతో కారేపల్లికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, 50కేజీల బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాలీలుల్లా ఖాన్, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వహీద్, ఫిరోజ్, మున్వార్ పాషా, పాలిక సారయ్య, మోసిన్, ముస్తాక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

11న ఎస్‌బీఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సత్తుపల్లి: శ్రీబండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1983–85 ఇంటర్ హెచ్ఈసీ, సీఈసీ గ్రూపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు కూకలకుంట రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సాగుతున్న గృహజ్యోతి సర్వే

- విద్యుత్ శాఖకు ప్రజాపాలన దరఖాస్తులు అనుసంధానం
- లబ్ధిదారులకు 200 యూనిట్లలోపు ఉచితం
- ఇంటింటా రీడింగ్ వివరాలు సేకరణ





సత్తుపల్లిలో మీటర్ రీడింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీఈఈ రాములు, సిబ్బంది (ఫైల్)

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టింది. విద్యుత్‌శాఖ మీటర్ రీడింగ్ యాప్‌కు ప్రజాపాలనలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసిన సమాచారాన్ని అనుసంధానం చేశారు. ఈ సమాచారంతో ఇంటింటికీ స్పాట్ బిల్లర్లు వెళ్లి మీటర్ రీడింగ్ స్కాన్ చేయగానే.. ఆ సర్వీస్ నంబర్‌తో ఉన్న కుటుంబ యజమాని సమాచారం యాప్‌లో వస్తుంది. అందులో గృహజ్యోతి సమాచారం వస్తుంది. ఈ సమాచారంతో వినియోగదారుడి ఆధార్, ఆహార భద్రతకార్డు, ఫోన్ నంబర్లతో పాటుగా ప్రజాపాలన దరఖాస్తు రశీదు నంబర్లు ఖచ్చితమా కాదా అని నిర్ధారిస్తారు. దీనికై వినియోగదారుడి సమాచారంతో సరిపోల్చి సర్వర్‌కు అప్‌లోడ్ చేస్తారు.

రెండురోజులకే యాప్ మార్చటంతో..

మీటరు రీడింగ్ కోసం ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి యజమానులు వారి ఆహారభద్రతకార్డు, సెల్ ఫోన్ నంబర్ ఇవ్వాలని ముందుగా ఒక యాప్‌ను మంగళవారం విద్యుత్‌శాఖ స్పాట్ బిల్లర్ల రీడింగ్ మిషన్లకు అనుసంధానం చేసింది. మళ్లీ రెండోరోజు ఆ యాప్‌ను తొలగించి అదనపు సమాచారం సేకరించాలని మరోయాప్‌ను అనుసంధానం చేసింది. ఇలా ఫార్మెట్లు మార్చటంతో వివరాలు సేకరించే సిబ్బంది గందరగోళానికి గురికావాల్సి వస్తోంది. విద్యుత్‌శాఖలోని క్షేత్ర స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఉద్యోగులంతా గృహజ్యోతి పథకం నిర్వహణలోనే తలమునకలౌతున్నారు.

రీడింగ్ తీసిన ఇళ్లల్లోనూ..

ఇప్పటికే 30శాతం ఈ నెల మొదటివారంలో మీటర్ రీడింగ్‌లు తీశారు. ప్రభుత్వం ఆదేశాలతో ఆయా ఇళ్లల్లో కూడా మళ్లీ రీడింగ్‌లు నమోదు చేసి సమాచారాన్ని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇంటికి వెళ్లినప్పుడు గృహ యజమాని లేనట్‌లెతై మళ్లీ సందర్శించి ఆ సమాచారం తీసుకొని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

పని భారంతో సతమతం..

ఇంటింటికీ తిరిగి మీటర్ రీడింగ్ చేసే స్పాట్‌బిల్లర్లు అసలే తక్కువగా ఉండగా అదనపు పనిభారంతో సతమతమౌతున్నారు. ఒక్కో ఇంటి వద్ద ఐదు నుంచి పది నిమిషాలకుపైగా వివరాల నమోదుకు సమయం పడుతుందని స్పాట్‌బిల్లర్లు వాపోతున్నారు. గృహజ్యోతి సమాచారం నమోదు చేసేందుకు అదనపు పారితోషకం ఇవ్వాలని కోరుతున్నారు.

గడువు పెంచాలి..

సత్తుపల్లి డివిజన్‌లో 92,988 గృహ వినియోగదారులు ఉండగా.. వీరిలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వారు జనవరి నెలలో 91,169 మంది ఉన్నట్లు తేలింది. డివిజన్‌లో 40 గృహ విద్యుత్ మీటర్ రీడింగ్ మిషన్లు 40 మాత్రమే ఉండటంతో వారు స్పాట్ బిల్లర్లతో ఈ ప్రక్రియను 15లోగా పూర్తి చేయాల్సి ఉండటం వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తుంది. 91,169 సర్వీస్‌లలో ఇప్పటి వరకు 4,621 సర్వీస్‌లకు మాత్రమే వివరాల సేకరణ పూర్తి అయింది. ఈ నెలాఖరు వరకు గడువు పెంచితేనే వివరాల సేకరణ సజావుగా సాగుతుందని పేర్కొంటున్నారు.

రేషన్‌కార్డు లేనివారి పరిస్థితి..

ప్రభుత్వం గృహజ్యోతి పథకానికి రెషన్‌కార్డు నంబర్ తప్పనిసరి చేయడంతో.. ఇటీవల సామాన్యప్రజలు గ్రామసభల్లో రేషన్‌కార్డులకోసం దరఖాస్తు చేసుకున్నారు. రేషన్‌కార్డు లేని తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా అద్దె ఇళ్లల్లో ఉండేవారికి ఉచిత విద్యుత్ అందుతుందోలేదోననే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సందేహాలు నివృత్తి చేస్తూ సిబ్బందిని ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నారు. మీటర్ల వద్ద గోడలకు పేపర్‌పై వివరాల నెంబర్లు రాసి పెట్టినట్‌లెతై ప్రక్రియ వేగవంతమౌతుందని అభిప్రాయపడుతున్నారు.

ప్రజాపాలన రశీదు కూడా..



గృహజ్యోతి పథకం కావాలంటే తప్పనిసరిగా ఆధార్, ఫుడ్ సెక్యూరిటీకార్డు, మొబైల్ నంబర్లతో పాటు ప్రజాపాలన దరఖాస్తు రశీదు నంబర్‌ను స్పాట్ బిల్లర్లకు ఇవ్వాలి. పథకం వద్దనుకుంటే ఇవ్వాల్సిన అవసరం లేదు. ఈ సమాచారం రీడింగ్‌తో పాటు ప్రభుత్వ సర్వర్‌కు అప్‌లోడ్ అవుతుంది. వినియోగదారులు విద్యుత్‌శాఖకు సహకరించాలి.

– ఎల్.రాములు, విద్యుత్‌శాఖ డీఈఈ, సత్తుపల్లి

గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోండి



ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలిస్తున్న విజిలెన్స్ జీఎం నాగప్రసాద్

తల్లాడ: రాష్ట్రప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విజిలెన్స్ జీఎం ఎం.నాగప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని తల్లాడ, ముద్దునూరు గ్రామాల్లో గృహజ్యోతి పథకం ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు, ఏడీఈలు హీరాలాల్, సత్యనారాయణ, ఖాదర్‌బాబు, ఏఈలు రాజేష్, సుందర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ఎర్రుపాలెం: విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బంది ఇంటికి వచ్చిన సమయంలో వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆధార్, రేషన్ కార్డు(ఫుడ్ సెక్యూరిటీ కార్డు), సెల్ నంబర్ అందించాలని మండల విద్యుత్ ఏఈ జి.అనూష అన్నారు. ఏమైనా సమస్యలుంటే తమను సంప్రదించాలని కోరారు.

గ్యాస్ రాయితీపై ఇంటింటి సర్వే..

కల్లూరురూరల్: గ్యాస్ రాయితీపై కల్లూరు మండలంలో ఇంటింటి సర్వే చేపట్టారు. భారత్, ఇండియన్, హెచ్‌పీ గ్యాస్ కంపెనీలు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వంట గ్యాస్‌కు సంబంధించిన పాస్‌బుక్‌లను పరిశీలిస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో అనేక మంది గ్యాస్ పాస్ పుస్తకంలో రెఫరెన్స్ నంబర్ తప్పుగా వేసినందున సిబ్బంది పాస్‌బుక్‌లోని నంబర్లను పరిశీలించి సరిచేస్తున్నారు. త్వరలో వంట గ్యాస్‌ను ప్రభుత్వం రూ.500లకే అందించడానికి సిబ్బందితో ముమ్మరంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే సమ్మె

తల్లాడ: మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వేతనాలను పెంచాలని కోరుతూ.. ఈ నెల 16న సమ్మె నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్‌కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. మధ్యాహ్న కార్మికులు గత ఆరు నెలలుగా మెనూ బిల్లులు, పెరిగిన వేతనం రాక.. అప్పుల పాలయ్యారన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి నిధులు విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కోడిగుడ్ల బిల్లును ఎనిమిది రూపాయలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మంకెన కృష్ణ, సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, తమ్మారపు వెంకటేశ్వర్లు, ప్రకాష్, వెంకటమ్మ, నక్షత్రం, భాగ్యవతి, మరియమ్మ, పద్మ, కనకమ్మ, సత్యావతి, ప్రమీల పాల్గొన్నారు.



ఎంఈఓ దామోదరప్రసాద్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

కల్లూరు: కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని ఆ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలోకి చేరిన సుధీర్‌రెడ్డి శుక్రవారం మండలంలోని రామకృష్ణాపురంలో బీజేపీ నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరుకు ఆకర్షితులై బీజేపీలోకి చేరానని స్పష్టం చేశారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలో రానున్నది బీజేపీనేనని 370కి పైగా ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు బీజేపీలోకి చేరారు. సమావేశంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, ఆపద వెంకట్రామారావు, బొర్రా నరసింహారావు, పర్సా రాంబాబు, పాలకొల్లు శ్రీనివాస్, ఆచంటి నాగస్వామి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, ఉపాధ్యక్షుడు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, రహ్మతుల్లా, తుమ్మలపూడి పుల్లారావు, రంగారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి, రామలింగేశ్వరరావు

'భారత్ బంద్'ను జయప్రదం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కొణిజర్ల: ఈ నెల 16న చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల రాంబాబు, కంపసాటి వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం కొణిజర్లలో ఆ సంఘం ఆధ్వర్యంలో భారత్ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కూలీల వ్యతిరేక ప్రభుత్వంగా మారి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డుగొర్ల గిరి, సుగుణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు శరత్, సర్వేశ్వరరావు, రామకృష్ణలు పిలుపునిచ్చారు. శుక్రవారం సత్తుపల్లిలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.యోబు, సత్యనారాయణ, వెంకట్రావ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొణిజర్ల: ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి గాయపడ్డ సంఘటన కొణిజర్ల మండలం పల్లిపాడు సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన రామారావు ద్విచక్రవాహనంపై ఖమ్మం నుంచి తల్లాడ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామారావుకు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

ఎయిడ్స్‌పై అవగాహన



బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న కొండయ్య, తదితరులు

మధిర: ఆత్కూరు సమీపంలోని అబ్బూరి మైదానంలో అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ డాక్టర్ పి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న కల్వరి మహోత్సవాల్లో గురువారం రాత్రి సామాజిక సేవకుడు లంకా కొండయ్య పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్, లెప్రసీ పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. స్టాప్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్ బులెటిన్ ద్వారా బ్యానర్ ను ప్రదర్శించారు. ఎయిడ్స్‌పై కల్వరి కళాకారుల బృందం ప్రదర్శించిన నాటిక ప్రజలను ఆకర్షించింది. కార్యక్రమంలో బాబురావు, తడికమళ్ల ఆనందరావు, దోర్నాల ఏసుపాదం, శ్యామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై..

మధిరరూరల్: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రఫీ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దని.. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వాడకూడదని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.కమల కుమారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తాపూరియా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు గుర్తించాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

వైరారూరల్: పంచాయతీలో ప్రత్యేకాధికారుల పాలన జరుగుతున్న నేపథ్యాన గ్రామాల్లోని సమస్యలను గుర్తించి ప్రత్యేకాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత ఎంపీటీసీలు తీసుకోవాలని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ సూచించారు. వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులు ప్రగతి నివేదిక చదివారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతుండగా.. జిల్లా ప్రభుత్వాస్పత్రి వైరాకు మారే అవకాశం ఉన్న నేపథ్యాన ఆక్రమణలో ఉన్న వైరా పీహెచ్‌సీ పరిధిలోని సుమారు ఆరున్నర ఎకరాల స్థలం సర్వే చేయించి తనకు నివేదిక పంపాలని రెవెన్యూశాఖ అధికారులను కమల్‌రాజ్ సూచించారు. అలాగే ఎమ్మెల్యే నిధులు రూ.కోటిలో నుంచి బోర్ల ఏర్పాటుకు అవకాశం ఉందా అని ఎంపీటీసీలు ప్రశ్నించగా.. ఫ్లోరైడ్ సమస్యలు ఉండడంతో బోర్లకు అవకాశం లేదని మిషన్ భగీరథ పథకం అందని గ్రామాలకు పైపు మరమ్మతులు, కొత్త పైపు లైను వేసుకొని భగీరథ నీటిని సరఫరా చేసుకోవాలని సూచించారు. నీటి పారుదలశాఖ అధికారులు ప్రగతి నివేదిక వినిపిస్తూ.. ప్రస్తుతం వైరా రిజర్వాయర్‌లో నీటి మట్టం 12 అడుగులు మాత్రమే ఉందని రైతులు జాగ్రత్తగా సాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు మాట్లాడుతుండగా.. విప్పలమడక, గరికపాడు, గన్నవరం గ్రామాలకు తాగునీరు అందడం లేదని ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. సమస్య పునరావృతం కాకుండా ప్రతి గ్రామానికి తాగు నీరు అందిస్తామని అధికారులు తెలిపారు. అబ్కారీ శాఖ నుండి ఉన్నతాధికారులు సమావేశానికి హాజరు కాకుండా కానిస్టేబుల్ సభకు హజరై ప్రగతి నివేదిక చదువుతున్న నేపథ్యాన ఉన్నతాధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహించిన జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ తక్షణమే అబ్కారీశాఖ సీఐ, ఎస్సైలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి, ప్రత్యేకాధికారులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా మార్చుతాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు దయానంద్

పెనుబల్లి: ప్రభుత్వం, భక్తులు, దాతల సహకారంతో ఐదేళ్లలో నీలాద్రీశ్వరాలయాన్ని రాష్ట్ర స్థాయిలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా మార్చుతామని జిల్లా కాంగ్రెస్‌నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. శుక్రవారం ఆలయంలో ఆలయ ఈఓ పాకాల వెంకటరమణ ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. మార్చి 8న నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి సమీక్ష నిర్వహించగా.. మట్టా దయానంద్ హాజరై మాట్లాడారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఏసీపీ రామానుజం మాట్లాడుతూ.. నీలాద్రి ఉత్సవాల నిర్వహణకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అదనపు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని, శాంతి భద్రతలు కాపాడుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, పిల్లి నవజీవన్, గూడూరు మాధవరెడ్డి, ఈడా కమలాకర్‌రావు, దొంతు మాధవరావు, మువ్వా అశోక్, ఎస్‌కె కరీముల్లా, నరసింహారెడ్డి, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన చీకటి చిన్ననరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నీలాద్రీశ్వరాలయ కమిటీ చైర్మన్‌గా నరసింహారావు



చిన్న నరసింహారావు

మండలంలోని నీలాద్రీశ్వరాలయ కమిటీ నూతన చైర్మన్‌గా లింగగూడెం గ్రామానికి చెందిన చీకటి చిన్న నరసింహారావును మట్టా దయానంద్ ప్రకటించారు. శుక్రవారం సత్తుపల్లిలో నిర్వహించిన సమావేశంలో పెనుబల్లి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఏకాభిప్రాయంతో చీకటి చిన్న నరసింహారావును నీలాద్రీశ్వరాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

పోస్టర్లు ఆవిష్కరించిన సండ్ర



చలో నల్గొండ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ నాయకులు

తల్లాడ: చలో నల్గొండ సభ పోస్టర్లను శుక్రవారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో సండ్ర మాట్లాడుతూ.. కేఆర్ఎంబీకీ కృష్ణా నది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో కృష్ణానది పరివాహక ప్రాంతానికి జరగనున్న నష్టంపై ప్రజలకు వివరించేందుకు ఈ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, నాయకులు డి.వెంకట్‌లాల్, డి.భద్రరాజు, మువ్వా మురళి, శీలం కోటారెడ్డి, కటికి నరసింహరావు, పోతురాజు వెంకటయ్య, కోడూరి వీరకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం..

కల్లూరురూరల్: మండలంలో పదవి విరమణ చేసిన సర్పంచ్‌లకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అనేక రహదారుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఈ నెల 13న నల్గొండలో కృష్ణా జలాల సాధనకోసం నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇస్మాయిల్, నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, సొసైటీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు, అంజయ్య, చావా వెంకటేశ్వరావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్ పనులు నిలిపివేయాలి

ఏన్కూరు: సీతారామ ప్రాజెక్ట్ పనులు నిలిపివేయాలని కోరుతూ.. మండలంలోని రేపల్లెవాడ, ఏన్కూరు, హిమామ్‌నగర్, భగవాన్‌నాయక్ తండ గిరిజన రైతులు శుక్రవారం తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు తమ పొలాలను సర్వే చేశారని, సీతారామ ప్రాజెక్ట్ రావడంతో తమ పొలాలకు సాగునీరు రాదని, మా పొలాలు ఇచ్చేది లేదని తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గిరిజన రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

మధిర/వైరా: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మధిర పట్టణంలోని ఆ యూనియన్ కార్యాలయంలో, వైరాలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లంకెల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు.. పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అసోసియేట్ సభ్యురాలు నంబూరి కనకదుర్గ యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలను, మెరుగైన సౌకర్యాలను కల్పించి రాష్ట్రంలోనే అగ్రగామిగా పీఆర్‌టీయూ సంఘం నిలిచిందన్నారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గరికపాడు జెడ్పీ పాఠశాల హెచ్ఎం డి.సత్యనారాయణ మాట్లాడుతూ.. గతంలో సంఘం ఎదుర్కొన్న సమస్యలు, వాటిని అధిగమించడానికి మోహన్‌రెడ్డి చేసిన కృషిని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పీఆర్‌టీయూ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వరరావు, ఎస్.కె మదార్ సాహెబ్, నాయకులు ఆర్ బ్రహ్మారెడ్డి, కొమ్ము శ్రీనివాసరావు, సీహెచ్ వి రవికుమార్, జి.కిరణ్ కుమార్, బూసా కోటేశ్వరరావు, కొలగాని ప్రసాదరావు, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, తూమాటి కృష్ణారెడ్డి, పిల్లి నరసింహారావు, శాంతబాబు, జమీర్, మద్రి కృష్ణయ్య, లింగంపల్లి అప్పారావు, మల్లెల శ్రీనివాస్, టీవీ రమణ, లక్ష్మీరాజ్యం, గుల్జార్, అరుణశ్రీ, రాజ్యలక్ష్మి, సంఘం వైరా మండల అధ్యక్ష, కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధనరెడ్డి, నాయకులు దయాకర్‌రావు, రామచంద్రయ్య, ఐజాక్, నాగబత్తిని స్వప్న, గృహలక్ష్మి, జ్యోతి, మోహనరావు, భిక్షారావు, చంద్రశేఖరరెడ్డి, సీతారామారావు, సత్యనారాయణ, నాగమల్లేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.



వైరా: పీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ కనకదుర్గ